# పాలేరులో కందాళ గెలుపే లక్ష్యం

## అండగా ఉంటామన్న ఆటో డ్రైవర్లు
## బీఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు



బీఆర్ఎస్‌లో చేరిన ఆటో కార్మికులు



పార్టీలో చేరిన సోలీపురం గ్రామస్తులు

ఖమ్మం రూరల్, నవంబర్ 11: పాలేరు ప్రజల ఆశాకిరణం ఎమ్మెల్యే కందాళతోనే మా ప్రయాణం అంటూ మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట కాలనీ ఆటో కార్మికులు ముందుకొచ్చారు. నగరంలోని 59, 60 డివిజన్లకు చెందిన 50 మంది ఆటో కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కందాళ తన క్యాంపు కార్యాలయంలో గులాబీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నందున పార్టీలో చేరిన ప్రతి ఆటో కార్మికులు పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తిరుమలయపాలెం మండలం సోలీపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు గిద్దె రాణీ-ఉప్పయ్య ఆధ్వర్యంలో మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కందాళ గెలుపుతోనే పాలేరు అభివృద్ధి



తెల్దారుపల్లిలో నిర్వహిస్తున్న కందాళ విజయమ్మ



పిండిప్రోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం, నవంబర్ 15: బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపుతోనే పాలేరు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సతీమణి కందాళ విజయమ్మ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లిలో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పూర్తిస్థాయిలో దళితబంధు అమలు చేయనున్నట్లు వివరించారు. పేదలకు రూ.5 లక్షల బీమా పథకం అమలు చేస్తారని తెలిపారు. ప్రచారంలో నాయకులు బిల్లగిరి ధనుంజయ, చిర్ర కృష్ణయ్య, గుంటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి గెలుపు కోసం తనయ ఇంటింటి ప్రచారం

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 15: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బుధవారం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురంలో కందాళ తనయ దీపిక ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తే మళ్లీ సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలతోపాటు ఎమ్మెల్యే కందాళ తన సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ ఎన్నికల వాగ్దానాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ నంబూరి శాంత, నాయకులు పాల్గొన్నారు.

### కేశ్వాపురంలో దీప్తిరెడ్డి ప్రచారం

తిరుమలాయపాలెం, నవంబర్ 15: తన తండ్రి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం కందాళ దీప్తిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందించినట్లు వివరించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి కందాళ సురేందర్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు జక్కుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు

## అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 15: ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో నిఘా కళ్లు, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామని, పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. జిల్లాలోని 1456 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వెబ్ కాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అక్రమాల అడ్డుకట్టకు వెబ్ కాస్టింగ్ దోహదపడుతుందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో అధికారులు నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తారన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు.

### గోడౌన్ పనులు పూర్తి చేయాలి

ఈవీఎం గోదాము పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రూ. 2.78 కోట్లతో నిర్మిస్తున్న ఈవీఎం గోడౌన్ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పనులు చివరి దశలో ఉన్నాయని, పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాంగణంలో వాహనాల కదలికలు, పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు.

### చెక్ పోస్టుల వద్ద నిఘా పెట్టాలి

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ప్రతి వాహనం తనిఖీ చేయడంతో జిల్లాలో పటిష్ట నిఘా పెట్టామని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీమ్ బృందాలతో తనిఖీలో సీజ్ చేసిన డబ్బు, మద్యం, ఉపకరణములు, బంగారు, వెండి ఆబరణాలు వివరాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్టాటిస్టిక్ సర్వేలెన్స్ బృందాలు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. పటిష్ట నిఘాతో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఎప్పటికప్పుడు సీజ్ చేసిన వివరాలను నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అధికారి, ఎక్స్ పెం డీచర్ నోడల్ అధికారి విజయకుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శిక్షణ నోడల్ అధికారి విజయనిర్మల, స్వీప్ నోడల్ అధికారి కె.శ్రీరామ్ పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఉత్తమ అధ్యాపకులకు అభినందన

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 15: నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 10 మంది అధ్యాపకులు గురు స్పందన అవార్డులు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్ జాకీరుల్లా బుధవారం వారికి అభినందనలు తెలిపారు. కళాశాలకు చెందిన రమా సత్యవతి, అనురాధ, రమేష్, సాంబ శివరావు, జె రమేష్, జె అనురాధ, లక్ష్మీకాంతం, వాల్య, అనితకుమారి సేవలను అభినందించారు.

### 18న బాలికల జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబోరేటరీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు అర్హులని, ఎంపికైన విద్యార్థులకు గౌరవ వేతనం, భోజన వసతి కల్పిస్తారని పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 15: సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ క్రైమ్ సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి, ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాగాళ్ళ చేతిలో మోసపోతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## నేడు తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలపై తనిఖీ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్15: విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జరిగిన తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను, పదో తరగతిలో అమలు చేస్తున్న లక్ష్యను రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ, జాతీయ స్థాయి బృందం గురువారం జిల్లాలోని పలు పాశాలలను తనిఖీ చేయనున్నది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయులు నిర్వహించిన అంశాల రికార్డులను పరిశీలించనున్నారు. జాతీయ స్థాయి బృందాల తనిఖీలకు సహకరించాలని బుధవారం మండల విద్యాశాఖాధికారులకు, మండల స్థాయి నోడల్ అధికారులకు డీఈవో సోమశేఖరశర్మ సూచనలు చేశారు. పాఠశాలల పరిశీలన అనంతరం జిల్లాస్థాయిలో విద్యాశాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించి ఉన్నాతాధికారులకు వివరాలు అందించనున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని డీఈవో ఆదేశించారు.

## కూసుమంచిలో వాహన తనిఖీలు



వాహన తనిఖీ చేస్తున్న డీసీవో, ఎన్నికల అధికారి శ్రీలత

కూసుమంచి, నవంబర్ 15: కూసుమంచిలో బుధవారం సూర్యాపేట-ఖమ్మం రహదారిపై కూసుమంచి సెంటర్‌లో డీసీవో, ఎన్నికల అధికారి శ్రీలత వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి పరిస్థితుల్లోనూ వాహనాల్లో నగదు, మద్యం వంటి వాటిని తరలించరాదన్నారు. ఏవైనా వస్తువులు తరలిస్తుంటే తగిన కాగితాలు, ఆధారాలు ఉండాలని, లేనియెడల అట్టి నగదు, వస్తువులను సీజ్ చేస్తామని తెలిపారు.

## 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



బీరోలులో బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు

తిరుమలాయపాలెం, నవంబర్ 15: మండలంలోని బీరోలులో వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాల వారు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీరోలు సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి దేవరం దేవేందర్‌రెడ్డి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన పోలెపొంగు పుల్లయ్య, దారమళ్ల రంగయ్య, వీరయ్య, ఎల్లమ్మ తదితరులు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పనితీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

## పిండిప్రోలులో ఇంటింటా ప్రచారం

తిరుమలాయపాలెం: బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని పిండిప్రోలులో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటువేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పార్టీ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్, ముత్తయ్య, కిరణ్, సునీల్, వెంకటేశ్వర్లు, మల్సూరు, వెంకన్న పాల్గొన్నారు.